క్లుప్తంగా

నాగారం ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



నాగారం ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

కోనరావుపేట: మండలం నాగారంలోని శ్రీకోదండ రామస్వామి ఆలయంలో ఎమ్మెల్యే రమేశ్‌బాబు పూజలు నిర్వహించారు. సోమవారం ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోదరి అరుణ, గ్రామస్తులు బాస శ్రీనివాస్, తీగల రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఇంటింటికీ పోల్ చిట్టీల పంపిణీ



పోల్ చిట్టీలను పంపిణీ చేస్తున్న బీఎల్‌వో

వీర్నపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం నుంచి బీఎల్‌వోల ద్వారా ఓటర్ స్లిప్‌ల పంపిణీ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెల 25లోగా పూర్తి చేసేలా ప్రతి బీఎల్‌వోలకు కేటాయించిన గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ ఓటర్ చిట్టీలతో పాటు మూడు పేజీల ఓటర్ గైడ్ సీవిజిల్ యాప్‌కు సంబంధించిన పత్రాలు పంపిణీ చేస్తున్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు ఎవరైనా అభ్యర్థులు మద్యం, డబ్బులు పంపిణీ చేస్తే సీ–విజిల్ యాప్‌లో 1950 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని బీఎల్‌వోలు ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు.

నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు

- కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యం కుప్పలు
- ధాన్యం ఆరబెట్టేందుకు అవస్థలు
- దళారుల పాలవుతున్న ధాన్యం



తిప్పాపూర్‌లో ఆరబెట్టిన ధాన్యం

వేములవాడఅర్బన్: ఆరుకాలం కష్టపడి పంట పండించిన రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే పడిగాపులు కాస్తున్నారు. మ్యాచర్ వచ్చిన కూడా కాంటాలు వేయకపోవడంతో కొందరూ రైతులు ఎదురుచూసి విసుగు చెంది చివరకు దళారులను ఆశ్రయిస్తున్నారు. ఒకవైపు చలి మబ్బులు కమ్ముకోవడంతో ధాన్యం తేమ శాతం రాక రైతులు ఆరబెట్టేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం ధాన్యం ఆరబెట్టి సాయంకాలం దగ్గరికి కుప్పలు చేస్తున్నారు.

కొనుగోలు కేంద్రాల్లో వసతులు కరువు

వేములవాడ మండలం నాంపల్లి పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గతంలో ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ ధాన్యం కోసం స్థలం చదును చేసేవారు. ఇప్పుడు స్థలం చదును చేయకపోవడంతో పాటు మ్యాచర్ కూడా చూడటానికి రావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. అలాగే మ్యాచర్ వచ్చిన కూడా ధాన్యం కాంటాలు వేయడం లేదని అందోళన చెందుతున్నారు. ఇప్పటికై నా అధికారులు పట్టించుకుని ధాన్యం కాంటా వేయాలని కోరుతున్నారు.

ధాన్యం దళారుల పాలు

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఆరబెట్టినా కూడా అధికారులు పట్టించుకోకపోవడంతో తప్పని పరిస్థితుల్లో దళారులకు అమ్ముతున్నారు. అలాగే ధాన్యం 40 కిలోల బస్తాకు 2.50 కిలోలు తరుగు, అలాగే హమాలీ కూలీలకు క్వింటాల్‌కు రూ.40లను రైతులు చెల్లించాలి. ఒక క్వింటాల్‌కు ఆరున్నర కిలోల తరుగు తీస్తున్నారు. మళ్లీ హమాలీ కూలీలకు డబ్బులు రైతులు చెల్లిస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2,200 చెల్లిస్తుంది. ఇవన్నీ చేసినా ధాన్యం డబ్బులు రైతు ఖాతాలో పాడాలి అంటే నెల రోజులు పడుతుందని రైతులు అంటున్నారు. అదే దళారులకు ధాన్యం అమ్ముకుంటే క్వింటాల్‌కు రూ.2 వేలు చెల్లిస్తున్నారని, అవి 70 కిలోల బస్తాలు, హమాలీ కూలీ లేదు. ధాన్యం డబ్బులు మరునాడు అందిస్తున్నారని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు కొనుగోళ్లపై దృష్టిసారించి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కోసి పదిహేను రోజులయ్యింది



నాంపల్లి పీఏసీఎస్ పరిధిలో ధాన్యం కొనుగోలు చేసేందుకు వస్తామని అంటున్నారు. కాని రావడం లేదు. కోతలు పూర్తయి పదిహేను రోజులవుతుంది. మ్యాచర్ కూడా వచ్చింది. కాంటాను వేయాలని కోరుతున్నాం.

– కుడుకల బాలయ్య, రైతు నాంపల్లి

వసతులు లేవు



తిప్పాపూర్‌లో ధాన్యం ఆరబెట్టేందుకు వసతి లేదు. గతంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఖాళీ స్థలం చదును చేసి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ఇప్పుడు పట్టించుకునే వారు లేక స్థలాన్ని మేమే చదును చేసుకున్నాం.

– గడ్డం బాలరాజు. రైతు. తిప్పాపూర్

దళారులకు అమ్ముకున్నాం



ధాన్యం ఆరబెట్టినా కూడా పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలుకు రాకపోవడంతో చూసి, చూసి ఇప్పటికీ 350 బస్తాలు దళారులకు అమ్ముకున్నాం. గతంలో వలే ధాన్యం కొనేందుకు పీఏసీఎస్ వారు సహకరించలేదు.

– మానుక కొమురయ్య, రైతు, తిప్పాపూర్

ఇంటింటికీ సంక్షేమ పథకాలు

- బీఆర్‌ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీనరసింహారావు



తక్కళ్లపెల్లిలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడకు బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

కథలాపూర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందించామని, మరోసారి అధికారం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తామని వేములవాడ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. సోమవారం కథలాపూర్ మండలం తక్కళ్లపెల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక ఈ ప్రాంతానికి గోదావరి జలాలు తెచ్చామని, మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికీ మంచినీరు రైతులకు నాణ్యమైన కరెంట్ ఇచ్చామన్నారు. తెల్లరేషన్‌కార్డు దారులకు రూ.5 లక్షల బీమా పథకం, బీడీ కార్మికులందరికీ జీవనభృతి అందజేస్తామని అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు బీఆర్‌ఎస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు గంగప్రసాద్, సర్పంచ్ మొలిగె లక్ష్మి, నాయకులు మేడిపెల్లి సాయిరెడ్డి, జిల్లా రాజు, కోట శంకర్, పొన్నం నరేందర్, రొక్కం హరీశ్‌రెడ్డి, చెక్కపెల్లి రాజ్‌కుమార్, కోట లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

మేడిపల్లిలో రోడ్‌షో

మేడిపల్లి: మండలంలోని ని మన్నెగూడెం, దమ్మన్నపేట, కల్వకోట, వల్లంపల్లి, మేడిపల్లి గ్రామాల్లో సోమవారం రోడ్‌షోలో చల్మెడ పాల్గొని ప్రసంగించారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

మన్నెగూడెం మాజీ ఎంపీటీసీ శంకర్, కల్వకోటలో 20 మంది యువకులు, వల్లంపల్లి గ్రామానికి చెందిన హిందుసేనా యూత్, వయలైన్ యూత్, పెరుక సంఘం అధ్యక్షుడితో పాటు 70 మంది సభ్యులకు చలిమెడ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

జెడ్పీ చైర్‌పర్సన్ ప్రచారం



కోనరావుపేట: వెంకట్రావుపేటలో ప్రచారాన్ని నిర్వహిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ అరుణ

కోనరావుపేట: మండలం వెంకట్రావుపేటలో జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మంతెన సంతోష్, ఎంపీటీసీ పల్లె మంజుల, యూత్ నాయకులు ముష్కం జీవన్, గంగసారి రమణారెడ్డి, మాందాల శ్రీనివాస్, దుర్గం మహేశ్, రాగెల్ల మనోజ్, మానుక ఎల్లయ్య, కదిరె మహిపాల్, ఇమ్మడిశెట్టి వేణు పాల్గొన్నారు. మండలంలోని మరిమడ్ల, కొండాపూర్, లో మాజీ మావోయిస్ట్ నేరెళ్ల జ్యోతి ఇంటింటా తిరుగుతూ చల్మెడను గెలిపించాలని కోరారు. ఆమె వెంట సర్పంచ్ మాట్ల అశోక్ పాల్గొన్నారు.

గడపగడపకు..

రుద్రంగి: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు గడప గడపకు తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, మెనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా చల్మెడను భారీ మెజార్టీతో గెలించాలని కోరారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, ఏఎంసీ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమాలకర్, నాయకులు గంగం మహేశ్, రాజేశం, చందుర్తి మాజీ జెడ్పీటీసీ అంబటి గంగాధర్, రుద్రంగి మాజీ ఉపసర్పంచ్ దేవేందర్ పాల్గొన్నారు.

చేతులు జోడించి అడుగుతున్నా.. చేతి గుర్తుకు ఓటెయ్యండి

- వేములవాడ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్



ఓట్లను అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్

వేములవాడ: చేతులు జోడించి అడుగుతున్న చేతి గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలంటూ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ వేడుకున్నారు. పట్టణంలోని భగవంతరావునగర్‌లో సోమవారం రాత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో మాట్లాడుతూ చుట్టపుచూపుగా వచ్చే నాయకులను నమ్మి మోసపోవద్దని అన్నారు. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి దొరల పాలన సాగిందని, ఇప్పుడొచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోకుండా బీసీ బిడ్డగా తనకు అవకాశం కల్పిస్తే వేములవాడను వెన్నెల వాడగా మార్చుతానన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం

కథలాపూర్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు పక్కాగా అమలు చేస్తామని ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం కథలాపూర్ మండలం దుంపేట, దూలూర్, బొమ్మెన, తక్కళ్లపెల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. దుంపేట గ్రామంలో ఎన్ఆర్ఐ తీగల మధురెడ్డి ఆధ్వర్యంలో 30 మంది యువకులు కాంగ్రెస్‌లో చేరారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు నాణ్యతలేకుండా నిర్మించి ప్రజాధనాన్ని వృథా చేసిన బీఆర్‌ఎస్‌కు ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పాలన్నారు.



మధురెడ్డికి పార్టీ కండువా కప్పుతున్న ఆది శ్రీనివాస్

ఇంటింటా ప్రచారం

రుద్రంగి: మండల కేంద్రంలో డీసీసీ కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మనోహర్, గడప గడపకు తిరుగుతూ ఆరు గ్యారంటీ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు.

కోనరావుపేట: మండలం బావుసాయిపేట, వెంకట్రావుపేట, మామిడిపల్లి, మరిమడ్ల గ్రామాల్లో షేక్ ఫిరోజ్‌పాషా ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

రైతుల కష్టం బీఆర్‌ఎస్ పాలు

- బీజేపీకి ఓట్లు వేసి ఆశీర్వదించండి
- సిరిసిల్ల బీజేపీ అభ్యర్థి రాణిరుద్రమ



గూడెంలో మాట్లాడుతున్న బీజేపీ సిరిసిల్ల అభ్యర్థి రాణి రుద్రమ

ముస్తాబాద్: రైతుల కష్టాన్ని బీఆర్‌ఎస్ ప్రభుత్వ దోపిడీ చేస్తోందని బీజేపీ సిరిసిల్ల అభ్యర్థి రాణిరుద్రమ విమర్శించారు. ముస్తాబాద్ మండలం ఆవునూర్, గూడెం, కొండాపూర్, నామాపూర్, చీకోడు, మొర్రాయిపల్లె గ్రామాల్లో సోమవారం రాణిరుద్రమ ప్రచారం చేపట్టారు. రోడ్‌షోలలో మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌ను నమ్మి పదేండ్లు అధికారం ఇస్తే తెలంగాణను అప్పులపాలు చేశారని విమర్శించారు. ఎరువులు, యూరియా మీద రైతులకు భారీ సబ్సిడీతో కేంద్ర ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. కిసాన్ సమ్మాన్ ద్వారా సాగుకు ఆర్థిక సాయం చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. క్వింటాలుకు ఆరు కిలోల ధాన్యాన్ని అదనంగా తీసుకుంటూ రైతులను నిండా ముంచుతున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. కమలం గుర్తుకు భారీగా ఓట్లు వేయాలని కోరారు. దేశంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. నియంత పాలనకు చరమగీతం పాడి, బీజేపీని ఆశీర్వాదించాలని కోరారు. యాభై ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. ఆయా గ్రామాల్లో అంబేడ్కర్, చాకలి ఐలమ్మ, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎంపీటీసీ లలిత, సర్పంచ్ సరిత, నాయకులు రెడ్డబోయిన గోపి, సంతోష్‌రెడ్డి, పద్మ, వెంకన్న, శ్రీనివాస్‌రావు, క్రాంతి, యెల్ల గిరి, మెంగని మహేందర్, మల్లేశం, అంజాగౌడ్, సంజీవ్, రవి, రమేశ్, రమేశ్‌రెడ్డి, గోపి, నరేశ్, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవకే రాజకీయాల్లోకి వచ్చా

- వేములవాడ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెన్నమనేని వికాస్
- వేములవాడలో భారీ రోడ్‌షో



రోడ్‌షోలో పాల్గొన్న వేములవాడ బీజేపీ అభ్యర్థి వికాస్‌రావు

వేములవాడ: తన తండ్రి సీహెచ్ విద్యాసాగర్‌రావు రాజకీయ సేవ చేశారని, తాను వైద్యుడిగా ఈ ప్రాంత ప్రజలకు అనేక స్వచ్ఛంద సేవలందించానని, కేవలం ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని బీజేపీ అభ్యర్థి చెన్నమనేని వికాస్‌రావు అన్నారు. సోమవారం వేములవాడలో నిర్వహించిన భారీ రోడ్‌షోలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. వేములవాడను దత్తత తీసుకుంటానని కేటీఆర్ మాట్లాడటం సిగ్గు చేటన్నారు. తాము దత్తత వెళ్లాల్సిన దుస్థితి తమకు లేదని, తనకు ఓటు వేసి గెలిపిస్తే తప్పకుండా సిరిసిల్ల కంటే ఎక్కువ అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. రోడ్‌షోలో ఎంపీ బండి సంజయ్, జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, డాక్టర్ దీప, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూరమ్మ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ

కథలాపూర్: తాను ఎమ్మెల్యేగా గెలిచాక ఈ ప్రాంతానికి నీళ్లందించే సూరమ్మ ప్రాజెక్టు గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని వికాస్ అన్నారు. సోమవారం కథలాపూర్ మండలం కలిగోట, అంబారిపేట, తుర్తి, పోతారం, ఇప్పపెల్లి, పోసానిపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్లలో సూరమ్మ ప్రాజెక్టు, కాలువ పనులు నిర్మించడంలో నిర్లక్ష్యం చేసిందన్నారు. అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యమని, ఈ ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్మల వినోద్‌రెడ్డి పాల్గొన్నారు.



బీజేపీలో చేరుతున్న కనగర్తి సర్పంచ్ భారతి

బీజేపీలో చేరిన బీఆర్‌ఎస్ సర్పంచ్

కోనరావుపేట: మండలం కనగర్తి గ్రామ సర్పంచ్ అనుపాటి భారతి, బాపురెడ్డి దంపతులు బీఆర్‌ఎస్ నుంచి బీజేపీలో చేరారు. కొన్నేళ్లుగా బీఆర్‌ఎస్‌లో కొనసాగుతున్న సర్పంచ్‌కు పార్టీలో సరైన గుర్తింపు లభించకపోవడంతో సోమవారం మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే అభ్యర్థి చెన్నమనేని వికాస్‌రావు–దీప ఆధ్వర్యంలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ ముగింపు వారోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకత, భాషా నైపుణ్యం, సమగ్ర వ్యక్తిత్వ వికాసం పెంపొందించేందుకు గ్రంథాలయాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. గ్రంథాలయాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కళాశాల గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, పుస్తక సమీక్ష, క్విజ్, కవితల పోటీలు, పుస్తక ప్రదర్శన నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు మధురాజేశ్, మల్లారెడ్డి, అఫ్సారీ ఉస్మానీ, రమాదేవి, రాజేశ్, విద్యార్థులు ఉన్నారు.

గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో..

తంగళ్లపల్లి: మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం గ్రంథాలయ వారోత్సవాలు ముగిసినట్లు ప్రిన్సిపాల్ రజిని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా అనేక రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుధాసింధు, లైబ్రేరియన్ వి.రజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అవినీతిని బయటపెడతాం

- మానకొండూర్ కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీఆర్‌ఎస్ అవినీతిని బయటపెడతామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని ముద్దికుంట, పచ్చునూర్, ఊటూర్ గ్రామాలలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలు చేసి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లో సంతృప్తి కరంగా లేవన్నారు. ఇటీవల పచ్చునూర్‌లో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన ఆరోపణలను తిప్పికొట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ ముద్దసాని సులోచన మాట్లాడుతూ తాను డబ్బులు తీసుకుని కాంగ్రెస్ పార్టీలో చేరలేదన్నారు. కాంగ్రెస్‌పైన లేనిపోని ఆరోపణలు చేయద్దన్నారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ నాయకుల వాగ్దానాలను నమ్మవద్దన్నారు. ఎమ్మెల్యే బసవన్న గౌడ మాట్లాడుతూ కర్ణాటకలో మాదిరిగానే ఇక్కడ అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తామన్నారు. ఎంపీపీ ముద్దసాని సులోచన, రాయచూర్ ఎమ్మెల్యే బస్వన్న గౌడ, కవ్వంపల్లి అనురాధ, ఊటూర్ ఎంపీటీసీ గోపు మమత, శ్రీనివాస్‌రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, వెలిశెట్టి కిషోర్, బొంగోని అనిల్, రంగస్వామి, మల్లేశ్ రాజేందర్, శ్రీనివాస్, శ్రీకాంత్, రాజేందర్, వైసెంపీపీ గోపు మధుసూదన్ రెడ్డి, కనకం అశోక్, తదితరులు పాల్గొన్నారు.



పచ్చునూర్‌లో మాట్లాడుతున్న కవ్వంపల్లి



ఒబులాపూర్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీపీ

వారసంతలో..

శంకరపట్నం : కేశవపట్నం మండల కేంద్రంలోని వారసంతలో సోమవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ మానకొండూర్ నియోజకవర్గ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణకు ఓటు వేయాలని నాయకులు ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటా వివరించారు..

ఇల్లంతకుంటలో..

తంగళ్లపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీపీ వూట్కూరి వెంకట రమణా రెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ఆరు గ్యారంటీలపై ప్రచారం నిర్వహించారు. చేయి గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా కవ్వంపల్లి సత్యనారయణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మాక్ పోలింగ్

సిరిసిల్లఎడ్యుకేషన్: సిరిసిల్ల పట్టణంలోని గోపాల్ నగర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులతో మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులే పోలింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్‌లుగా, ఎన్నికల నిర్వహణ అధికారులుగా విధులుగా నిర్వర్తించారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో విద్యార్థులకు ఓటింగ్‌పై కనీస అవగాహన కల్పిస్తే వారంతా వారి నివాస ప్రాంతంలో ఓటు వేయడంపై చైతన్యం కల్పిస్తారన్న ఉద్దేశ్యంతో పోలింగ్ నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ వివరించారు. విద్యార్థులను ఓటర్లుగా, అధికారులుగా విభజించి రహస్య ఓటింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంపిణీని పరిశీలించిన ఎంపీడీవో

తంగళ్లపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో ఓటర్ స్లిప్పుల పంపిణీని సోమవారం తంగళ్లపల్లి ఎంపీడీవో పి.లచ్చాలు పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటరు స్లిప్పులను ఓటర్లకు త్వరితగతిన పంపిణీ చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి రఘువీరారెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల వాహనాల తనిఖీ

తంగళ్లపల్లి: మండల కేంద్రంలో సోమవారం ఎస్సై వి.వెంకటేశ్వర్లు ఆదేశాలతో పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఎన్నికల నియామవళి అమలులో ఉన్నందున నిబంధనల మేరకు నడుచుకుంటూ అధికారులకు సహకరించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలుంటాయని అన్నారు. కార్యక్రమంలో తంగళ్లపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రిసోర్స్ పర్సన్‌కు సన్మానం

తంగళ్లపల్లి: మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ, ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో కెఫిన్ టెక్ రిసోర్స్ పర్సన్ ఇమ్రాన్ బేగ్‌ను ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ రజిని మాట్లాడుతూ కళాశాలలో నవంబర్ 2 నుంచి 20 వరకు స్కెచ్చింగ్ అండ్ రెండరింగ్, ఫ్యాషన్ ఇల్‌స్ట్రేషన్ వర్క్‌షాప్ నిర్వహించినట్లు తెలిపారు. స్పాన్సర్‌గా వ్యవహరించిన కెఫిన్ టెక్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శైలజ, సుమన, నర్సింగ్, రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.